# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 33 | వరంగల్ | శనివారం, 11 అక్టోబర్ 2025 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- ఆహ్లాదకరంగా బతుకమ్మ కుంట
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** బతుకమ్మ కుంట ను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు, అభివృద్ధి పనులు అతి త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడు తూ.. కోటి 50 లక్షల రూపాయలతో ప్రారంభించిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయన్నారు. మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.

## అంగన్ వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ.. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పునాదిలోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాజరు శాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్.బి.ఎస్.కె. డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు,సూపర్ వైసర్ లు,పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల పేరుతో

# కాంగ్రెస్ డ్రామా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** కాంగ్రెస్ 420 హామీలలో 42 శాతం బిసి రిజర్వేషన్ డ్రామా అని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని మాజీ మంత్రి దయాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదని, ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారని తెలిపారు.స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపింది మేము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నిందని తెలిపారు.55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి, దానికి మేమంతా కలిసి వస్తామని అని తెలిపారు.ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహార్ లో ఎన్నికలు ఆగిపోయాయి, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయి. ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా అన్నారు. ఈ రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందకుండా ఎన్నికలు నిర్వహించి, మళ్లీ ఆ ఎన్నికలు రద్దు అయితే నష్టపోయేది బిసి బిడ్డలు కాదా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఒడిదల సతీష్ కుమార్ , శంకర్ నాయక్,పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గం లోని బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




రిజర్వేషన్ సాధనకు

**ఇక ఉద్యమ బాట**

2


## ఖైరతాబాద్ పీసీసీ అబ్జర్వర్‌గా

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుల నియామక కసరత్తు వేగవంతమైంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి వివిధ జిల్లాలకు పీసీసీ అబ్జర్వర్లను నియమించారు. ఇందులో భాగంగానే పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని ఖైరతాబాద్ జిల్లా పీసీసీ అబ్జర్వర్ గా నియమించారు. ఈ నెలాఖరులోగా అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది.



## రిజర్వేషన్ సాధన కోసం
# ఉద్యమ రూపకల్పన

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** జీవో నెంబర్ 9 తో బీసీలకు న్యాయం జరగదని 42 శాతం రిజర్వేషన్ అమలు కాదని రాష్ట్రంలో ఉన్న బీసీ మేధావులు, ప్రొఫెసర్లు, బీసీ సంఘాలు, వివిధ కుల సంఘాలు మొదటినుండి మొత్తుకుంటు న్నా నేపథ్యంలో గురువారం హైకోర్టు స్టే ఇవ్వ డంతో రాజ్యాధికార పార్టీ తెలంగాణ బందుకు పిలుపునిచ్చింది. శుక్రవారం హనుమకొండలో ని కాళోజి జంక్షన్ వద్ద సంఘాల నాయకులు జీవో ప్రతులను దహనం చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల ప్రక్రియ ఆగి పోవడంతో బీసీలకు శాశ్వతంగా 42 శాతం రిజర్వేషన్ కూడా సమాధి కాబోతున్నదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అగ్రకులాలను బీసీలు తరిమికొడతారనే భయంతో బిసి రిజర్వేషన్ పేరిట 42 శాతం రిజర్వేషన్ చెల్లని జీవో నెంబర్ 9 పెట్టి రాజకీయ పార్టీలన్నీ కుట్రలను కుతం త్రాలను రాజ్యాధికార పార్టీ బట్టబయలు చేస్తుం




దన్నారు. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీలు బంధు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ముదిరాజ్, టిఆర్పి స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ మార్త శ్రీను, వరంగల్ జిల్లా టిఆర్పి నాయకులు పెండల సంపత్ పటేల్, జంగిలి శ్రీనివాస్, పోలు రాజు, పల్లకొండ చందు, మాదం నరేష్ యాదవ్, టిఆర్పి ముఖ్య నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు ప్రధాన మంత్రి ధన్‌ధాన్య
# కృషి యోజన ప్రారంభం

### గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రూపొందించిన ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారని, పథకానికి జనగాం జిల్లా ఎంపిక అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకా నికి చేపట్టాలిసిన ఏర్పాట్ల గురించి శుక్రవారం కలెక్టరెట్ లోని వీసీ హల్ నుండి వ్యవసాయ, గ్రామీణభివృద్ధి, మత్స్య, కో ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గూగుల్ మీటింగ్ నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేసారు. కలె క్టర్ మాట్లాడుతూ.. పేదలు, యువత, రైతులు, మహిళల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యం గా ఈ పథకం దోహదపడుతుందన్నారు. వ్యవ సాయం మాత్రమే కాకుండా మత్స్య సంపద, పశుసంవర్ధక తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి పె ట్టాలన్నారు. స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచి, తద్వారా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చొరవ తీసుకోవాలన్నారు. వచ్చే 6 సంవ త్సరాల వరకు అమలు అయ్యే ఈ పథకంలో భాగంగా.. జిల్లాలో వివిధ శాఖ ల ద్వారా చేపట్టే వివిధ రకాల కార్యకలాపాలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందిస్తున్నమన్నారు. ఈ వీసీలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, డిఆర్డీవో వసంత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బెన్షలోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్, ఆర్డీవోలు, LDM, కలెక్టరెట్ AO, తహసీల్దార్ లతో రెవిన్యూకి సంబందించిన వివిధ అంశాలపై శుక్రవారం కాన్ఫరెన్స్ హల్ లో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సేకరణకి సంబందించి రైతులకు చెల్లించాలిసిన నష్ట పరిహారా న్ని త్వరగా అందించాలన్నారు. నష్ట పరిహారం చెల్లించేందుకు సంబంధిత రైతుల బ్యాంకు వివరాలను సేకరించేందుకు, వచ్చే సోమవారం నుండి శుక్రవారం వరకు గ్రామ పరిపాలన అధికారులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. భూ భారతి, సాదాబైనమాకి సంబందించిన దరఖాస్తులను జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ కి సంబందించిన పెండింగ్ లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.




## కానిస్టేబుల్ కుటుంబానికి
# బీమా చెక్కు అందజేత

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ 5 లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి శుక్రవారం అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10న రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ హతీరామ్ మరణించారు.ఈ సందర్బంగా మర ణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరిం టెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.

## ఆసియా, ఇర్ఫాన్‌కు
# నాయిని అభినందన

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ మైనార్టీ గురుకులంలో ఇంటర్ చదువుతున్న మహ్మద్ ఆసియా, కొత్తవాడ గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ చదువుతున్న మహ్మద్ ఇర్ఫాన్ తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. తమిళనాడులో జరిగిన కరాటే మహోత్సవంలో ప్రపంచస్థాయి గౌరవం సంపాదించి, జిల్లా, రాష్ట్రానికి పేరు తేవడం గర్వ కారణమని ఎమ్మెల్యే నాగిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. వీరిద్దరి భవిష్యత్తు మరింత ప్రతిభావం తంగా ఉండాలని ఆయన కోరారు. తమిళనాడు చెన్నైలోని తాంబరం S.I.B.E.T కాలేజీలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాస్టర్ బాలమురుగన్ ఆధ్వర్యంలో, లండన్ నుండి వచ్చిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి మిస్టర్ రిషి నాద్ సమక్షంలో ఈ ప్రతిష్టాత్మక పోటీ నిర్వ హించారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘన్‌పూర్ టౌన్ లో 33/11కేవి స్టేషన్ ఘనపూర్ టౌన్ విద్యుత్ ఉప కేంద్రంలో మర మ్మత్తులు చేస్తునందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎన్పిడిసిఎల్ స్టేషన్ ఘనపూర్ ఏఈ పగిడి ముంతల శంకర్ అన్నారు.ఈసందర్బంగా ఏఈ మాట్లాడుతూ ప్రతినెల రెండో శనివారం సబ్ స్టేషన్ మెంటనెన్స్ నెలవారి మరమ్మతు లు చేస్తున్న కారణంగా శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు స్టేషన్ ఘనపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలోని బస్టాండ్ మేన్ రోడ్,స్టేషన్ రోడ్,ఎస్సీ కాలనీ,గౌట్ హాస్పిటల్ ఏరియా, మాడల్ కాలనీ,బొడ్రాయ్ తోపాటు చాగల్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

## పోలియో వ్యాక్సినేషన్‌పై శిక్షణ

**పాలకుర్తి వాణి, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వరంగల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సబ్ నేషనల్ పోలియో వ్యాక్సినేషన్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వరంగల్ పట్టణ ప్రాంతంలో ఈ వ్యాక్సినేషన్ ఆదివారం 12 అక్టోబర్ 2025 రోజున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలం తా స్వచ్ఛందంగా తమ పిల్లలను వ్యాక్సినేషన్ సెంటర్కు తీసుకువచ్చి వ్యాక్సినేషన్ ఇప్పించాలని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సీకేఎం, ఎంజీఎం, చింతల్, దేశాయిపేట, పోర్ట్ వరంగల్, కీర్తి నగర్, రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట, కాశీబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 20,121 మందికి 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా ఏడు బస్టాండ్ రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇస్తారని తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341